బీసీల సమస్యలపై పోరాడుతాం

జిల్లా సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కిల్లి

విశాలాంధ్ర-కొత్తూరు : బిసి వర్గాల సంక్షేమానికి పాటుపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిల్లి కుమారస్వామి అన్నారు ఇక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 80శాతం బీసీ జనాభ ఉంది అనిఅన్నారు విరంధరిని ఒక తాటిపైకి తెచ్చి వారి హక్కులు కోసం పాటు పెడతాం అని అన్నారు. జిల్లాలో గల అన్ని మండలాల్లో కమిటీలు వేస్తాం అన్నారు. తమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, సంఘం పెద్దలు ఎంతో నమ్మకంతో ఈ పదవీ అప్పగించారని, బీసీలు రాజకీయలకతీతంగా ముదుకు రావల్ అని అన్నారు.

చిన్నపాటి వర్షాలకు చిత్తడైన అలుదు కేలవలస ప్రధాన రహదారి

విశాలాంధ్ర-జలుమూరు : గత రెండు రోజులుగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలకు అలుదు జంక్షన్ నుండి కేలవలసకు వెళ్లే ప్రధాన రహదారి చిత్తడి చిత్తడి గా తయార్అయింది సుమారు కిలోమీటర్స్ పొడవు గల ఈ రహదారి గతంలో గోతులు గోతులుగా ఉండగా ఆ పైన వర్షాలుకురుస్తుండడంతో మరింత దారుణంగా తయారయిందని ప్రయాణికులు వాపోయారు విజయ రహదారిపై జమ చక్రం దంత భద్రాచలం అనేక గ్రామాలకు ప్రధాన రహదారి అని తాత్కాలిక మరమ్మతులైన చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

ఉద్దానం తాగు నీటి పధకాన్ని నాబార్డ్ డి.డి.ఎం సందర్శన: రమేష్ కృష్ణ

విశాలాంధ్ర-హిరమండలం: జిల్లాలో సుప్రసిద్ధ మంచినీటి పథకం లిఉద్దానం తాగు నీటి పథకంలి హిరమండలంలో ప్రారంభమై జిల్లాలో చిట్టచివరి ప్రాంతమైన ఉద్దానానికి నీటిని అందించుటకు ఈ పథకం ఉపయోగపడిందని నాబార్డ్ డిడిఎంఎం రమేష్ కృష్ణ అన్నారు. బుధవారం నాబార్డ్ డిడిఎం హిరమండలం వద్ద మెగా త్రాగు నీటి పథకం ను సందర్శించారు. ఈ ప్రాజెక్టుకు మొత్తం 700 కోట్లు నిధులు ఖర్చుకాగా నాబార్డ్, ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం నుండి 125 కోట్లు ఆర్.ఐ.డి.ఎఫ్. ద్వారా నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఆయన హిరమండలం వద్ద నిర్మించిన పంపు హౌస్ తో పాటు మెలియపుట్టి లో నిర్మించిన నీటి శుద్ధి విభాగాన్ని పరిశీలించారు.

27న విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాగోలు సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా ఆమదాలవలస మండలం పరిధిలో కొన్ని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల నిర్వహణ వలన కొత్త రోడ్, తోటాడ, అక్కివరం, వంజంగి, దూసి తదితర గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అన్నారు.

పోలాకి: ఆర్డీ.ఎస్.ఎస్ పనులు నిమిత్తము కొత్త లైన్లు వేయుట వలన దీర్ఘాసి గ్రామములో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శంకర్రావు విలేకరులకు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దీర్ఘాసి గ్రామ వినియోగదారులు విషయాన్ని గ్రహించి విద్యుత్ అధికారులకు సహకరించాలని తెలిపారు.

నెహ్రూ యువ కేంద్రం వద్ద 27న ఉద్యోగ మేలా

- జిల్లా ఉపాధి అధికారి కె. సుధ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఈనెల 27వ తేదీన నెహ్రూ యువ కేంద్రం, ఆర్.టీ.సి.కాంప్లెక్స్ బ్యాక్ సైడ్ లో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.సుధ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వరుణ్ మోటార్స్‌లో రేలాషన్ షిప్ మేనేజర్లు ఉద్యోగానికి ఏదైనా డిగ్రీ ఉండి 21 నుండి 35 వయస్సు కలిగి ఉండాలన్నారు. ఖాళీలు 25 ఉన్నాయని, ఈ ఉద్యోగాలకు పురుషులు మాత్రమే అర్హులని, నెలకు జీతం రూ.16,500లు ఉంటుందని, జీతంతో పాటు (ఇన్సెంటీవ్), 2 వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. శ్రీకాకుళం, పలాస, సోంపేట, టెక్కలి, రాజాం, పాతపట్నం, పాలకొండ ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతలు/ఉద్యోగ అనుభవ వివరములను (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎన్‌సీఎస్.జీవోవీ.ఇన్) వెబ్ సైట్ లో నమోదు చేసుకొని హాజరు కాగలరని ఆ ప్రకటనలో కోరారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్ధులు జూన్, 27వ తేదీన ఉదయం 10.00 గంటలకు నెహ్రూ యువ కేంద్రం, ఆర్.టీ.సి. కాంప్లెక్స్ బ్యాక్ సైడ్, శ్రీకాకుళం వద్దకు తమ బయోడేటా, సర్టిఫికేట్లు, ఆధార్ కార్డ్ తీసుకొని హాజరుకాగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. బుధవారం విశాఖ ఏకాలనీ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం జాతీయ రహదారిలో సమీపంలో బుధవారం తెల్లవారు జామున చీపుర్లపాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి పేట గ్రామానికి చెందిన బుడత రత్నాలమ్మ మృతి చెందగా, ఆమె భర్త లోకనాదం తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే తల్లి పేట గ్రామానికి చెందిన బుడత రత్నాలమ్మ ఆమె భర్త లోకనాథం ప్రతిరోజు శ్రీపులపాడు వద్ద జరిగే కూరగాయల మార్కెట్కు తెల్లవారుజామున కూరగాయలు తీసుకుని వెళ్లి విక్రయం చేస్తుంటారు .ఎప్పటిలాగే బుధవారం తెల్లవారుజామున 3:30 గంటలకు తమ ట్రాలీ బండి పై సారీకంద మూటలను తీసుకొని శ్రీపురం కూగాయల మార్కెట్ కు తీసుకెళ్తుండగా వెనుక నుండి గుర్తు తెలియని లారీ ఢీకొనడంతో రత్నాలమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, లోకనాథం తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ లోకనాథలను స్థానికులు టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా , మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు శ్రీకాకుళంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై వి సత్యనారాయణ తెలిపారు. రత్నాలమ్మ మృతదేహాపోస్టుమార్టంకు తరలించినట్లు ఆయన తెలిపారు.

ఎన్‌డిఎ ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగపర్చుకోవాలి

ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర-వీరఘట్టం మండలం: మండలంలోని మర్రిగూడగిరిజన గ్రామంలో నియోజకవర్గ గిరిజన సంక్షేమ మరియు అభివృద్ధి కోసంఎన్ డిఎ ప్రభుత్వ పథకాలు అయిన పి ఎం జన్మన్ మరియు అభియాన్ గ్రామ ఉత్తకార్ అభియాన్ మొదలగు పథకాల అమలతీరును గిరిజనులకు క్షుణ్ణంగా వివరిస్తూ సదరు పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాలని అందుకోసం సంబంధిత అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు అయ్యేలా చూడాలని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఎంజిఆర్ మాట్లాడుతూ ఎన్ డిఎ కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో పిఎం జన్మన్ మరియు దాజ్‌గు పథకాలను గిరిజనలుసద్వి నియోగించుకోవాలని అన్నారు. పి ఎం జన్మన్ మరియు దాజ్‌గు పథకాల క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి కమ్యూనిటీ, ఆదాయ, ఆధార్ మొదలగు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు మాస్టర్, ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్ రావు, జడ్పీటీసీ పీ బుచ్చి బాబు, ఈఓ పీ ఆర్డి డి గోవిందా రావు, ఎం ఈ ఓ కిలారి రాంబాబు, ఎం జి ఆర్ యువ సేన అధ్యక్షులు డా.. పోతురాజు శ్రీధర్, ఎన్ సాయి పట్నాయక్, కూటమి నాయకులు,కార్యకర్తలు,మరియు పరిసర ప్రాంత గిరిజనలు పాల్గొన్నారు.

సినిమా టికెట్ల పేరుతో శ్రీదేవి థియేటర్‌లో దోపిడీ

సి.పి.ఐ నియోజకవర్గ ఇంఛార్జ్ కె.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో శ్రీదేవి థియేటర్‌లో సినిమా టికెట్ల పేరుతో దోపిడి జరుగుతుందని సి.పి.ఐ నియోజకవర్గ ఇంఛార్జ్, కొన్న శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన థియేటర్‌లో ప్రేక్షకులతో మాట్లాడుతూ ఒక టికెట్ డబ్బులు ఇస్తే రూ.150అని, ఫోన్ పే చేస్తే రూ.155అని సిబ్బంది అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. అధికంగా వసూలు చేస్తున్నారని సిబ్బందికి అడుగగా మా థియేటర్ యాజమాన్యం ఇలా వసూలు చేయమన్నారని, ఫోన్ పే చేయటం వలన మాకు బ్యాంకు ఖాతాలో డబ్బులు కట్ అవుతాయని అన్నారన్నారు. ఈ విషయమై శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక టికెట్‌పై అదనంగా రూ.5వసూలు చేయటం సరికాదన్నారు. ఈ విషయమై సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి, థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఇంఛార్జ్, శ్రీనివాసరావు కోరారు.

నవధాన్యాల విధానంతో ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : తొలకరిలో సాగుచేసే వరి పంటలో ఎద పద్ధతిలో ఎకరానికి 2కిలోల వంతున నవధాన్యాలను వరివిత్తనంతో కలిపి విత్తుకొని ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు సూచించారు. మండలంలోని ఎర్రాగులపేటలో నిర్వహించిన పొలం పిలిస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖద్వారా ప్రోత్సహిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాల్లోకెల్లా నవధాన్యాల సాగు రాబోవు రోజుల్లో కీలక భూమిక పోషించబోతోందని తెలిపారు. రైతులతో నవధాన్యాల విధానం అమలు చేస్తున్న క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. నవధాన్యాల పద్దతి తో నేలలో సేంద్రియ కార్బనశాతం పెంచడం, పైరుకు ఉపయోగపడగల అనంతమైన సూక్ష్మ జీవ జాతుల వృద్ధి ద్వారా పోషక లభ్యత పెంచడం వలన రసాయన ఎరువుల వినియోగం చాలా వరకు తగ్గించుకోవచ్చని అన్నారు. పైరు చీడపీడలను తట్టుకోవడం వలన అధిక దిగుబడులతో సాగు లాభదాయకం కానుంది అని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు బాలక సాయికిశోర్, ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు తంగి విజయమ్మ, కింజరాపు ఉష, వేణమ్మ అభ్యుదయ రైతులు సవ్వాన ప్రసాదరావు మొదలుగువారు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి చైల్డ్ అండ్ మినీ ఫెన్సింగ్ పోటీలు

- అండర్-10, అండర్-12 విభాగాల రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకి ఎంపికలు

- శ్రీకాకుళం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని రాజా

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్ : జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని టౌన్ హాల్ వేదికగా ఈ నెల 26న (గురువారం) జిల్లా స్థాయి చైల్డ్ అండ్ మినీ ఫెన్సింగ్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఫెన్సింగ్ పోటీలను నిర్వహించ నున్నట్లుగా జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బలభద్రుని రాజా తెలిపారు. అండర్ -10(చైల్డ్), అండర్ -12(మినీ) విభాగాలలో బాలురు,బాలికలకి వేర్వేరుగా ఈ పోటీలను నిర్వహించ నున్నట్లుగా పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ పోటీలలో పాల్గొనదలచే బాలబాలికలకు చెల్లుబాటు అయ్యే ఫెన్సింగ్ అసోసియేషన్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండవలెనని తెలియజేసారు. అండర్ -12(మినీ) విభాగంలో పోటీలలో పాల్గొనే అభ్యర్థులు జనవరి 1,2014 లేదా తర్వాత జన్మించిన వారే అర్హులని పేర్కొన్నారు. అలాగే అండర్ -10(చైల్డ్) విభాగంలో పాల్గొనే వారు జనవరి 1,2016 లేదా తర్వాత జన్మించిన వారే అర్హులని తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన వారు వ్యక్తిగత ఫెన్సింగ్ కిట్ తో హాజరుకావాలని ,పుట్టిన తేది ధృవీకరణ కోసం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్, అడ్రస్ ప్రూఫ్ కోసం ఆధార్ కార్డును తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఫెన్సింగ్ ఎన్ ఐఎస్ కోచ్ జోగిపాటి వంశీని ని ఈ సెల్ నెంబర్ లో 7660874844 సంప్రదించాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు బలభద్రుని రాజా కోరారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచిన వారిని ఈనెల 29న విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేసారు.

ఇరాన్‌పై అమెరికా దాడులను ఖండించాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఇరాన్‌పై ఇజ్రాయిల్ అమెరికా దాడులను తీవ్రంగా ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, బొత్స సంతోష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు టి.తిరుపతిరావు, ఆర్.అరవింద్‌లు మాట్లాడుతూ సామ్రాజ్యవాద దురాక్రమణలకు బాధితులైన వారి పక్షాన వామపక్ష భావజాలం గలవారు సంఘీభావం తెలపాలన్నారు. ఇంతకాలం పరోక్ష పాత్ర పోషిస్తూ వివిధ దేశాల మధ్య యుద్ధాన్ని సృష్టించిన అమెరికా ఇప్పుడు ప్రత్యక్షంగా ఇరాన్ పై దాడికి తెగబడటం గర్హనీయమన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనాలోచిత నిర్ణయాలను కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇప్పటికే రద్దు చేసిన 42 కార్మిక చట్టాలను పునరుద్దరించాలన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలన్నారు. కార్మికులపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఖండించారు. ఈకార్యక్రమంలో వామపక్ష పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారాతో ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట ఎక్సైజ్ సీఐ బి.వి.రమణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల కంచిలి, మందస మండలాల్లో నిర్వహించిన దాడుల్లో నాటుసారాతో పలువురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మందస మండలం గుడ్డికోల గ్రామంలో 40లీటర్ల నాటుసారాతో గురువారి అనే మహిళను అరెస్ట్ చేశారు. అదే గ్రామంలో 300 లీటర్ల బెల్లం ఊటను కూడా ధ్వంసం చేశారు. సోంపేట మండలం బాతుపురం గ్రామంలో వంద నాటుసారా ప్యాకెట్లుతో రమేష్‌నాయక్‌ అనే వ్యక్తి అరెస్ట్ చేశారు. సోంపేట మండలం రాజాం గ్రామంలో 50 నాటుసారా ప్యాకెట్లుతో ఢిల్లమ్మ అనే మహిళను కూడా అరెస్ట్ చేశారు. ఈమెకు నాటుసారా సరఫరా చేసిన కంచిలి మండలం చొట్రాయిపురంనకు చెందిన కర్రి నర్సింహంపై కేసు నమోదు చేశారు. ముగ్గురు నిందితులను సోంపేట కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించారు. ఈ దాడుల్లో ఎస్సై సుజాత, సిబ్బంది భానుప్రసాద్, మార్కారావు, విజయ్, గాలిబ్, రమణ, వెంకటేష్, ఉమాపతి పాల్గొన్నారు.

ఏపీపీజీసెట్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన టి.హారిక

విశాలాంధ్ర-టెక్కలి: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న టి హారిక బుధవారం విడుదలైన ఏపీపీజీసెట్ ఫలితాలలో బోటనీ విభాగంలో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డిఆర్. టి.గోవిందమ్మ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని అన్నారు. హారిక కు అధ్యాపకులు వాసుబాబు కోచింగ్ అందించడం జరిగిందని తెలిపారు. తన తల్లి గృహిణి, తండ్రి పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగి అని ప్రతి ఒక్కరూ కష్టపడితే ఎంతటి విజయమైన సాధించగలరని అన్నారు. హారిక పట్టుదలతో చదివి పరిశోధకు రాలు కావాలనుకుంటుందని తెలిపారు. అనంతరం ఆమెకు కుటుంబ సభ్యులతోపాటు అధ్యాపకులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

ప్రమాద బీమా సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సోంపేట: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా అందిస్తోన్న వ్యక్తిగత ప్రమాదబీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎల్.అనంత రావు పేర్కొన్నారు. ఈ మండలం కొర్లాం ఏపీజీవీబీ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన రెల్ల ధర్మారావు కుటుంబానికి పది లక్షల రూపాయల చెక్కును బుధవారం అందజేశారు. గతంలో ధర్మారావు పేరిట బ్యాంకులో 500 రూపాయల ప్రీమియం చెల్లించి అనంతరం ప్రమాదంలో మరణించడంతో ఈ బీమా సహాయాన్ని ఆయన భార్య ఆర్.సుశీలకు అందజేశారు. ఇటువంటి చిన్నమొత్తాన్ని ప్రీమియంగా చెల్లించి ప్రమాదబీమా సౌకర్యం ప్రతి ఒక్కరూ పొందే విధంగా బ్యాంక్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎం.రాజారమేష్, నోడల్ ఆఫీసర్ ఎవిఎం గుప్తా, కర్తలిపాలెం సర్పంచ్ గున్నయ్య, మాజీ సర్పంచ్ పాపారావు, ఎస్‌బిఐ ప్రతినిధి వై.రామారావు, ఏరియా మేనేజర్ మాధవ్‌సాహు, సిఎస్‌టి మీనా, వీఓఏ చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

బాధితుల అండగా కూటమి ప్రభుత్వం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కూన ప్రమీల

విశాలాంధ్ర-ఆమదాలవలస : బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ధైర్యాన్ని భరోసాను అందిస్తుందని మాజీ ఎంపీపీ స్థానిక ఎమ్మె ల్యే సతీమణి కూన ప్రమీల అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడిన కుటుంబాలకు ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులను మంజూరు చేయించారు. ఆ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అనారోగ్యం బారినపడి కష్టాల్లో ఉన్న మెట్ల గీతా కుమారికి 70,000, సింహాద్రి అరుణకుమారికి రెండు లక్షల అరవై వేలు బగాది భాస్కర చంద్ర కు 1,21000, అన్నిపు సురేష్ బాబుకు 67000, బొర్రా యమున కు లక్ష 2000, పెద్ది మాలతి భాయ్ కి 63000, వారి ఇంటి వద్ద ప్రమీల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అంద జేశారు. పార్టీలకు, కులాలకు, అతీతంగా, ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కష్టం అనుకుని వచ్చే ప్రతి కుటుంబానికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ అర్హులైన వారికి ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత ఎమ్మె ల్యే రవికుమార్ కి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభు త్వం ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడంలో ముందున్నా రని వారు తెలిపారు. ఆమెతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయం సాగుతో సూక్ష్మ పోషకాలు వృద్ధి

విశాలాంధ్ర-కవిటి: ప్రకృతి వ్యవసాయం సాగుతో సూక్ష్మ పోషకాలు వృద్ధి చెందుతాయని డి ఎం ఎం టి తులసయ్య రైతులకు వివరించారు. ఈ మేరకు బుధవారం సిలగం గ్రామంలో ఎం సావిత్రి వ్యవసాయ క్షేత్రంలో 0.15 సెంట్లు భూమిలో ఏటీఎం సాగును అనంతపురం మోడల్లో సాగు చేశారు. అందులో భాగంగా 4 అడుగులువేడెల్పు బెడ్ 1 అడుగు వేడెల్పు నీటి కాలువ అదేవిదంగా 8 బెడ్స్ తయారు చేసి అందులో ఘన జీవామృతం వేసి భీజామృతంతో విత్తనాలు శుద్ధి చేసిన 18 రకాల విత్తనాలను వరుస క్రమంలో అనగా మొదటిగా దుంపజాతిలో ముల్లంగి, ఆకుకూరలలో గోంగూర, క్యారెట్, తోటకూర, బీట్రూట్, పాలకూర, అదేవిధంగా కాయగూరలు బెండ, గోరుచిక్కుడు, తీగజాతి బీర, కాకర, ఆనప, మొక్కజొన్న ఏటీఎంకి చుట్టుపక్కల పెట్టుకోవడం జరిగింది. ఈ విధంగా పలు రకాల విత్తనాలు పెట్టుకోవడం వలన భూమిలో పలు రకాల సూక్ష్మ పోషకాలు వృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ పోషకాలు వలన భూమిలో పలురకాల సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని అన్నారు. తద్వారా అధిక పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు లభ్యమవుతాయనీ మరియు 365రోజులు భూమి పచ్చగా ఉండటం వలన భూమిలో సేంద్రియకర్బణం తయారవుతుందని అన్నారు. మొక్కలు తయారు చేసుకున్న ఆహారంలో 40 శాతం ఆకులు, కొమ్మలకు, పువ్వులకు అందిస్తాయనీ 20 శాతం కాండము వేర్లుకు అందిస్తాయనీ మిగిలిన 40 శాతం భూమిలో ఉన్న సూక్ష్మజీవులకు ఆహారంగా అందిస్తాయని తెలిపారు. ఈ విధంగా ఏటీఎం మోడల్ వెయ్యడం వలన కలుషితం లేని మంచిపోషకాలు కలిగిన ఆహార పదార్థాలు మనకి లభ్యమవుతాయని తెలియజేశారు. అందువల్ల ప్రతి ఒక్క రైతు కూడా ఏటీఎం మోడల్ వేసుకొని మంచి ఆహార పదార్థాలు పొందాలని ఏ ఎం ఎం టి నరసింహ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ పవన్, ఐ సి ఆర్ పి సంతోషి, స్వాతి, జయ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాతుపురంలో ఆందోళన

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మావోయిస్టు పార్టీకి చెందిన ఏవోబి కేంద్ర కమిటీ సభ్యులు పట్టుబడ్డారన్న సమాచారం మేరకు బుధవారం వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామంలో ప్రజా పౌర, మానవ హక్కుల సంఘాలు, మావోయిస్టుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. బాతుపురం గ్రామానికి చెందిన ఏ ఓ బి కేంద్ర కమిటీ సభ్యులు మెట్టూరు జోగారావు అలియాస్ టెక్ శంకర్, చెల్లూరి నారాయణ అలియాస్ సురేష్ లు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారంతో ఉద్దానం ఒక్క సారిగా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో బాతుపురం గ్రామంలో ప్రజా సంఘాల నాయకులు, మావోయిస్టుల కుటుంబ సభ్యులు సమావేశం అయ్యారు. పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు లను ఎన్ కౌంటర్ చేయెద్దంటూ నినాదాలతో హోరెత్తించారు. పోలీసుల అదుపులో ఉన్న వారిని ప్రజాస్వామ్య బద్దంగా అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోరారు.ఈ నేపథ్యంలో సాయుధులైన పోలీసులు బాతుపురంలో గుంపులు గుంపులుగా తిరుగుతుండటంలో ఏం జరుగుతుందోనన్న అయోమయ పరిస్థితి నెలకొంది. మావోయిస్టుల సానుభూతి పరులు సైతం భయాందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- టిడిపి మండల అధ్యక్షుడు కృష్ణారావు

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను బెజ్జిపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో ఆయన చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్సీ నారాయణస్వామి, వీఆర్వో బాలకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది మహాలక్ష్మి, శశికళ, గ్రామస్తులు జగన్నాథం, రుంకు సత్యనారాయణ, అంగన్వాడి టీచర్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

చెత్తాచెదారంతో తహసిల్దార్ కార్యాలయ ఆవరణం

విశాలాంధ్ర-జలుమూరు: 10 గ్రామాలు పది మంది ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కలిగించవలసిన మండల స్థాయి అధికార యంత్రాంగం కనీసం పట్టించుకోకపోవడం విమ ర్శలు వినిపిస్తున్నాయి. సాక్షాత్ మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ చెత్తాచెదారం దర్శనం ఇవ్వడంతో అక్కడికి వచ్చే ప్రజలు అనేక విమర్శలు చేస్తున్నారు. కార్యాలయం కిటికీల వద్దనే పూర్తిస్థాయిలో ఈ చెత్త కనిపించడం పలు విమర్శలు నిలిపిస్తున్నాయి. మండల స్థాయి కార్యాలయాలే ఇలా ఉంటే గ్రామస్థాయి కార్యాలయాలు ఇక ఎలా ఉంటాయోనని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి పారిశుద్ధ కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు పొందండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రైతులు పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడులు పొందాలని స్థానిక వ్యవసాయ అధికారి ఎస్. గోవిందరావు తెలిపారు. బుధవారం ఓనర్ గ్రామంలో పంట మార్పిడిపై రైతు లతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా వరి పంటలు నికర ఆదాయం తక్కువగా ఉండడం తో పాటు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని అందుకోసం వరికి బదులుగా మునగా బొప్పాయి, అరటి, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన వన పంటలు వైపు రైతులు మొగ్గ చూపాలని తెలియజేశారు. అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి వరిలో విత్తన శుద్ధి ,కలుపు నివారణ యాజమాన్యం పద్ధతులు పై తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు సర్పంచ్ చల్ల అప్పలనాయుడు, ఏఈఓ టి .మధు కిరణ్, పాల్గొన్నారు.

రథయాత్ర ఉత్సవాలకు సర్వం సిద్ధమైన బైరాగిపేట గ్రామం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం మర్రివలస పంచాయ తీ బైరాగిపేట గ్రామంలో ఈ నెల 27 శుక్రవారం నుండి జరిగే రథయాత్ర ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు శతా బ్దాల చరిత్ర కలిగిన ఈ ఉత్సవాలు పర్లాకిమిడి మహారాజు వారు ప్రారంభించారని నాటి నడి నేటి వరకు ఉత్సవాలు జరుగుతున్నాయని అర్చకుడు కార్తీక్ దాస్ తెలిపారు దేవాదాయ శాఖ శ్రీముఖలింగం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు పాటు కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిపేందుకు సిద్ధం చేసినట్లు కార్య నిర్వహణ అధికారి పి ప్రభాకర్ రావు తెలిపారు 27న ఉదయం ప్రత్యేక పూజలు సాయంత్రం దాతలు ఇచ్చిన రథంపై స్వామివారి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు తొమ్మిది రోజుల్లో 10 సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ప్రభాకర్ రావు తెలిపారు ఐదు ఏడు శనివారం ముగింపు జరుగుతుందని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-రణస్థలం: రణస్థలం, లావేరు మండలాలకు చెందిన సుమారు 400 మంది ఉన్న పెన్షనర్స్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. బుధవారం క్యాంప్ కార్యాలయం లో వారు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. అధ్యక్షులుగా పిన్నింటి సూర్యనారాయణ, ప్రధానకార్యదర్శి గా మాడుగుల రామారావు, ఉపాధ్యక్షులు గా బాలి రామునాయుడు, సహా కార్యదర్శి గా మన్నె కృష్ణానందం తదితరులు ఎన్నుకోబడినట్లు తెలియ జేసారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయ జేశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ కొరకు ఎమ్మె ల్యేకి వారు విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం తరుపున మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సాయి డెంటల్ కాలేజ్ ఆధ్వర్యంలో దంత పరీక్షలు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఆవరణలో బుధవారం ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. సాయి డెంటల్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో సుమారు 80 మంది వృద్ధులకు దంత వైద్య పరీక్షలు చేశారు. కాలేజ్ కు చెందిన సీనియర్ దంత వైద్యాధికారులు కొంత మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసువల్లి కృష్ణబాబు, వార్డు మెంబర్లు, పొట్నూరు కృష్ణప్రసాద్, బి.ఎల్.శర్మ, రఘుపాత్రుని శ్రీధర్, పంచాయితీ ఈ.ఓ, పి.ద్రాక్షాయిణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంవిధాన్ హత్య దివస్

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో బుధవారం సంవిధాన్ హత్య దివస్ ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ 1975, జూన్ 25వ తేదీ నుండి 1977,మార్చి 21వ తేదీ వరకూ నాటి దేశ ప్రధాన మంత్రి, ఇందిరాగాంధీ దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితిని విధించింది. దీనివలన దేశ ప్రజలకు పౌర స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ హరిం చబడిందని తెలిపారు. దీనితో పాటు కొంతమందికి రాజకీయ ఖైదులు జరిగటం వలన ప్రజా స్వా మిక హక్కులు భంగం కల్గటం జరగటంతో ఈ రోజును సంవిధాన్ హత్య దివస్‌గా జరుపు కోవటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

జగన్నాధ రథయాత్ర స్థలాన్ని పరిశీలించిన పంచాయితీ

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో పెద్దపేట వీధిలో ఉన్న శ్రీ జగన్నాధ స్వామివారి ఆలయాన్ని బుధ వారం మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకర రావు పరిశీలించారు. ఈ నెల 27వ తేదీ నుండి జూలై 7వ తేదీ వరకూ 11రోజుల పాటు నిర్వహించే శ్రీ జగ న్నాధ రథయాత్రకు ఆలయం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ వేసి, పరిసరాలు పరిశుభ్రంగా చేయాలని కార్మికులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్, సాసువల్లి కృష్ణబాబు, వార్డు మెంబర్లు పొట్నూరు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

పారదర్శకంగా ట్రాన్స్ఫర్స్ చేయాలని ఎంపీడీవోకి వినతి

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో సచివాలయం ఉద్యోగులు పారదర్శకంగా ట్రాన్స్ఫర్ చేయాలని పోలాకి మండల కార్యాలయంలో మండల అధికారి రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు విలేకరులతో మాట్లాడుతూ ర్యాంకులు బేస్ చేసుకుని సొంత మండలాల్లో అవకాశం కల్పించాలని హైయెర్ ఇంక్రిమెంట్ గ్రేడ్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరు సంవత్సరాలు సర్వీసులో ఉన్న సచివాలయం ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించాలని మండల సచివాలయాలు ఉద్యోగులు ఎం పి డి ఒ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.

ప్రమాదబీమా సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సోంపేట: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా అందిస్తోన్న వ్యక్తిగత ప్రమాద బీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎల్.అనంతరావు పేర్కొన్నారు. ఈ మండలం కొర్లాం ఏపీజీవీబీ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన రెల్ల ధర్మారావు కుటుంబానికి పది లక్షల రూపాయల చెక్కును బుధవారం అందజేశారు. గతంలో ధర్మారావు పేరిట బ్యాంకులో 500 రూపాయల ప్రీమియం చెల్లించి అనంతరం ప్రమాదంలో మరణించడంతో ఈ బీమా సహాయాన్ని ఆయన భార్య ఆర్.సుశీలకు అందజేశారు. ఇటువంటి చిన్నమొత్తాన్ని ప్రీమియంగా చెల్లించి ప్రమాదబీమా సౌకర్యం ప్రతి ఒక్కరూ పొందే విధంగా బ్యాంక్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎం.రాజారమేష్, నోడల్ ఆఫీసర్ ఎవిఎం గుప్తా, కర్తలిపాలెం సర్పంచ్ గున్నయ్య, మాజీ సర్పంచ్ పాపారావు, ఎస్‌బిఐ ప్రతినిధి వై.రామారావు, ఏరియా మేనేజర్ మాధవ్‌సాహు, సిఎస్‌టి మీనా, వీఓఏ చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

బీజామృతంతో విత్తనశుద్ధి

విశాలాంధ్ర-సోంపేట: వరి విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేయడం వలన తెగుళ్లు దరి చేరవని ప్రకృతి వ్యవసాయ పథకం ఐవిఆర్‌పి కృష్ణవేణి పేర్కొన్నారు. ఈ మండలం పలాసపురం యూనిట్ ఆధ్వర్యంలో ఎగ్రికల్చర్ అసిస్టెంట్ జీవిత సమక్షంలో రైతులకు విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగమైన బీజామృతం గొప్ప ఔషదమని అన్నారు. 5 కిలోల ఆవుపేడ, 5లీటర్ల ఆవు మూత్రం కలిపి బీజామృతం తయారు చేసుకోవాలని వివరించారు. విత్తనశుద్ధి సందర్భంలో కొంచెం సున్నం కలుపుకుని అరగంటపాటు నీడలో ఆరబెట్టి తర్వాత విత్తనాలు జల్లుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

నాటుసారాతో ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర-సోంపేట:సోంపేట ఎక్సైజ్ సీఐ బి.వి.రమణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల కంచిలి, మందస మండలాల్లో నిర్వహించిన దాడుల్లో నాటుసారాతో పలువురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మందస మండలం గుడ్డికోల గ్రామంలో 40లీటర్ల నాటుసారాతో గురు వారి అనే మహిళను అరెస్ట్ చేశారు. అదే గ్రామంలో 300 లీటర్ల బెల్లం ఊటను కూడా ధ్వంసం చేశారు. సోంపేట మండలం బాతుపురం గ్రామంలో వంద నాటుసారా ప్యాకెట్లుతో రమేష్‌నాయకో అనే వ్యక్తి అరెస్ట్ చేశారు. సోంపేట మండలం రాజాం గ్రామంలో 50 నాటుసారా ప్యాకెట్లుతో ఢిల్లమ్మ అనే మహిళను కూడా అరెస్ట్ చేశారు. ఈమెకు నాటుసారా సరఫరా చేసిన కంచిలి మండలం చొట్రాయిపురం నకు చెందిన కర్రి నర్సింహంపై కేసు నమోదు చేశారు. ముగ్గురు నిందితులను సోంపేట కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించారు. ఈదాడుల్లో ఎస్సై సుజాత, సి బ్బంది భానుప్రసాద్, మార్కారావు, విజయ్, గాలిబ్,రమణ,వెంకటేష్, ఉమాపతి పాల్గొ న్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత మరువాడ

విశాలాంధ్ర సంతబొమ్మాళి. పోలాకి మండలం అక్కువరం గ్రామంలో జరిగిన క్రికెట్ పోటీల్లో, సంతబొమ్మాళి మండలం మరువాడ క్రికెట్ జట్టు ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. జిల్లా నలుమూలల నుంచి 38 క్రికెట్ జట్లు పాల్గొన్నాయని క్రికెట్ టీం కెప్టెన్ వై. ప్రసాద్ బుధవారం తెలిపారు. ప్రథమ బహుమతిగా 15000 రూపాయలు నగదు, షీల్డ్ ను గ్రామ పెద్దలు చేతుల మీదుగా బహుకరించారని ఆయన తెలిపారు. ప్రైజ్ మనీతో ఏడు గ్రామాలలో గల పాఠశాలలకు ఏడు గోడగడియారాలు కొని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరువాడ క్రికెట్ టీం చెందిన క్రీడాకారులు ఉన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు పొందండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రైతులు పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడులు పొందాలని స్థానిక వ్యవసాయ అధికారి ఎస్. గోవిందరావు తెలిపారు. బుధవారం ఓనర్ గ్రామంలో పంట మార్పిడిపై రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా వరి పంటలు నికర ఆదాయం తక్కువగా ఉండడంతో పాటు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని అందుకోసం వరికి బదులుగా మునగా బొప్పాయి, అరటి, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన వన పంటలు వైపు రైతులు మొగ్గ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సర్పంచ్ చల్ల అప్పలనాయుడు, ఏఈఓ టి .మధు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అడ్డంగిలో బిర్సా ముండా జయంతి

విశాలాంధ్ర కొత్తూరు మండలం అడ్డంగి గ్రామంలో ఆదివాసుల అభ్యున్నతి లక్ష్యంగా బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కలిపిస్తుందని తులసీ అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాలను గిరి జనులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు, కార్య కర్తలు,మరియు పరిసర ప్రాంత గిరిజనలు పాల్గున్నారు.

అభిమానుల మధ్య యువనేత శివాజీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సోంపేట:ఇచ్ఛాపురం నియోజకవర్గం నాలుగు మండలాలు, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ నుంచి హాజరైన వేలాది మంది కార్యకర్తలు, అభిమానుల నడుమ ఎమ్మెల్సీ నర్తు రామారావు కుమారుడు, వైసీపీ యువనేత నర్తు శివాజీ జన్మదిన వేడుకలు సోంపేటలో బుధవారం ఎంతో ఘనంగా నిర్వహించారు. యువనేతగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా ఇచ్ఛాపురం నియోజకవర్గానికి పరిచితమైన శివాజీ జన్మదిన వేడుకలు కవిటి మండలం తన స్వగ్రామమైన కొత్తపుట్టుగలో ప్రారంభమై సోంపేటలో ముగిసాయి. కొత్తపుట్టుగ నుంచి వందలాది వాహనాలతో ఊరేగింపుగా బయలుదేరి, కవిటి, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, కంచిలి మండలం మీదుగా సోంపేటకు చేరుకున్నారు. సోంపేటలోని బిరుసువాడ కాలనీలో కేక్ కటింగ్ కార్యక్రమం వేలాది మంది అభిమానుల మధ్య నిర్వహించారు. తమ కులదైవమైన కంచిలిలో గల శ్రీకృష్ణ ఆలయం వద్ద కూడా పూజలు నిర్వహించి కేక్ కటింగ్ చేపట్టారు. అలాగే ఇచ్ఛాపురంలో స్వేచ్ఛావతి అమ్మవారికి, ధనేశ్వర తులసమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. సోంపేట బిరుసువాడ కాలనీవద్ద అభిమానులు శివాజీ యొక్క 20 అడుగుల భారీ కటౌట్‌ను ఆవిష్కరించారు. ప్రజాసేవ చేయాలన్న దృఢ సంకల్పంతో రాజకీయ అరంగేట్రం చేసి పార్టీ నేతలు, కార్యకర్తల అభిమానాన్ని చూరగొని పార్టీ పటిష్టత కోసం నిర్విరామంగా కృషి చేస్తోన్న శివాజీ జన్మదిన వేడుకల్లో అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోంపేటలో కార్యకర్తలకు, అభిమానులకు పెద్దఎత్తున విందుభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంచిలి, సోంపేట, కవిటి మండలాల వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరై జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

పాఠశాలలు రద్దు కావడానికి విద్యాశాఖ అధికారియే కారణం

విశాలాంధ్ర-మందస: మందస మండలంలో ప్రాథమికోన్నత పాఠశాలలు రద్దుకావడానికి ముఖ్య కారకులు మండల విద్యాశాఖాధికారియే కారణం అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబురావు దుయ్యబట్టారు. మండలంలో గల వివిధ పాఠ శాలలు, ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ మందస శాఖ బుధవారం మండల విద్యాశాఖ అధికారి ఎం లక్ష్మణరావు ను వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండలంలో పది ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా ప్రస్తుతం ఒక ప్రాథమికోన్నత పాఠశాల కూడా లేకపోవడం దుర్మార్గమైన చర్యని, వీటిని రద్దుచేసి బాలికల విద్యకు దూరం చేయడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే అని బాబురావు అన్నారు. జిల్లా కార్యదర్శి గున్న రమేష్ మాట్లాడుతూ కొరడాబడి పాఠశాల నుండి ఇతర పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రవహిస్తున్న ఏరు దాటాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ దాని పరిశీలించకుండా యూపీ పాఠశాల రద్దు చేయడం సరైనది కాదని, సరియాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దూరంలో ఉన్న హరిపురం, రంగోయి పాఠశాలలకు వెళ్లడానికి రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల బాలికలు విద్యకు దూరమవుతారని, బాల కార్మికులుగా మారతారని తెలియజేశారు. గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హెన్నాలి పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగాలని డిమాండ్ చేయడంతో హెన్నాలి పాఠశాలను తాత్కాలిక ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగించడం సరియైన చర్య కాదని అన్నారు. విద్యా కమిటీలు నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేయడంతో హెన్నాలి ప్రజలు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు మాట్లాడుతూ ఇటీవలి మందస మండలానికి బదిలీపై వచ్చిన కొత్త ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందేలా చూడాలని, కొత్త టెక్స్ట్ బుక్స్ విద్యార్థులందరికీ అందేలా చూడాలని, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు అందజేయాలని, ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు డ్రాప్ బాక్స్ లో ఉంచకపోవడంతో వారి పేర్లను నమోదు చేసుకోవడంలో జాప్యాన్ని పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వర రావు, మండల అధ్యక్షులు జగదీష్ బడిత్య, కోశాధికారి సోమనాథ్ సిస్టు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-వజ్రపు కొత్తూరు: వజ్రపుకొత్తూరు వెలుగు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం లబ్ధిదారులు ఆధ్వర్యంలో ఎపిఎం గొడబ ప్రసాదరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. పిల్లల భవిష్యత్ కోసం ఎంతమంది పిల్లలు ఇంట్లో ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం ద్వారా ఆర్థికంగా డ్వాక్రా మహిళలకు భరోసా కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సూరాడ మోహనరావు, అరసవెల్లి ఉమామహేష్, మండల సమాఖ్యల అధ్యక్షులు సరస్వతి, వివోఎలు, సిసిలు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత

విశాలాంధ్ర-కవిటి: కళాశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని ప్రిన్సిపల్ సింహాచలనాయుడు అన్నారు. ఈ మేరకు బుధవారం కవిటి జూనియర్ కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో భాగంగా కళాశాల ప్రాంగణాన్ని చదును చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. సింహాచలం నాయుడు మాట్లాడుతూ కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరు వచ్చుదనం పెంచడానికి ప్రతిజ్ఞ చేయాలని కోరారు. వివిధ ప్రాంతాల నుంచి తీసుకు వచ్చిన వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. జె. పాపారావు, జి. విష్ణు మూర్తి, వి. హరి, కె. ఉగాది నాయుడు, డి. అనసూయ, బి. శ్రీనుబాబు, కె. కరుణశ్రీ, డి. రమేష్,బి. అంజన, ఎల్. ఆనంద్, పాల్గొన్నారు.

లోహరిబంద చెరువు అక్రమణలు తొలగించండి

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: మండలంలో గుల్లలపాడు రెవిన్యూ పరిధిలో ఉన్న లోహరి బంద చెరువులో అక్రమణలుతొలగించి రైతాంగాన్ని ఆదు కోవాలని గుల్లలపాడు రైతులు కోరారు. ఈ మేరకు బుధవా రం తహశీల్దార్ సీతా రామ య్యకు, ఎస్.ఐ బి.నిహార్‌కు వినతిపత్రాలు అందజేశారు. లోహరిబంద చెరువు గర్భంలో గత కొన్ని రోజులుగా కొంతమంది అక్రమించుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చెరువు గర్భంలో ఆక్రమణలు తొలగించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు.

పొలం పిలుస్తోందిలో విత్తన శుద్ధిపై అవగాహన

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలోని కలివరం రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది లో విత్తన శుద్ధి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు ఆధ్వర్యం లో బుధవారం నిర్వహించారు. విత్తనాల ద్వారా వ్యాపించే తెగుళ్లను నివారించే పద్ధతులను తెలియజేశారు. అందులో భాగం గా విత్తనశుద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఒక కేజీ విత్తనాలు కి 8 గ్రాములు సూడోమోనస్ కలిపి విత్తుకోవడం వలన అగ్గి తెగులు, ఎండుతెగులు, పాము పొడ తెగులు మొదలగు తెగులును సుడో మోనస్ ద్వారా నివారించవచ్చని వివరించారు. విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన రావు, వ్యవసాయ విస్తరణ అధికారి తమ్మినేని రాము, వ్యవసాయ సహాయకులు బొడ్డేపల్లి భానుజీ రావు మరియు రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాంకులు సాధించినప్పుడే గుర్తింపు

హెచ్‌ఎం సనపల రామకృష్ణ.

విశాలాంధ్ర-కవిటి: చదువుకునేటప్పుడు విద్యార్థుల్లో పోటీ తత్వం ఉండి ర్యాంకులు సాధించినప్పుడే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని హెచ్‌ఎం సనపల రామకృష్ణ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలో గల బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరుగురు విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ లో ఎంపికైన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు నిమ్మన ప్రసాద్ (579) బెందాళం అఖిల (575), గండుపిల్లి పవన్ (574),నౌపడ ఉదయ్ (570) ఒంగోలు, ఈరోతు గణేష్ రావు (575) ఆర్కె వ్యాలీ,బిసాయి నరేష్ (575) న్యూజివీడు ట్రిబుల్ ఐటికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెందాళం శ్రీరాం ప్రసాద్, ఎంపీటీసీ దుద్ది సతీష్, మాజీ ఎంపీటీసీ బెందాళం విజయ కృష్ణ, ఎస్‌ఎంసి చైర్మన్ బల్లెడ సౌమ్య శ్రీపతి, వైస్ చైర్మన్ బలగ ధర్మారావు, రిటైర్డ్ ఇంజనీర్ భగీరథ దొలాయ్ విద్యార్థులకు అభినందించారు.

సహలాలపుట్టుగలో...

మండలంలోని సహలాల పుట్టుగ జిల్లా పరిషత్ ఒయా ఉన్నత పాఠశాలలో ట్రిబుల్ ఐటీ కి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం వి తారకేశ్వరి తెలిపారు. నూజివీడు ట్రిబుల్ ఐటీ కి హత్తి ఉదిత్, శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కి ఎర్ర సిద్దు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు గోపాల్ మహాపాత్రో, శివరాం బెహరా, రంజిత్ గౌడ్, రుక్కు ప్రధాన్, త్రిలోచన్, కిరణ్ గౌడో, హేమలత, లత, సర్పంచ్ రవి ప్రధాన్, స్కూల్ చైర్మన్ జానకి, గ్రామ పెద్దలు మురళి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జగన్నాథస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో బుధవారం దేవాదయ శాఖ టిపి మనస్వి ఆధ్వర్యంలో నేతోత్సవం మరియు జగన్నాథ స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండగగా జరిపారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్బన్ ఆరోగ్య కేంద్రం ద్వారా త్వరలో వైద్య సేవలు

మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం మొగిలిపాడు వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న అర్బన్ ఆరోగ్య కేంద్రం లను త్వరలోనే వాడుక లోనికి తీసుకువచ్చి ప్రజలకు వైద్య సేవలు అందిస్తామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. బుధవారం ఆయన ఆరోగ్య కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామారావు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఉద్దేశంతో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి చుట్టూ ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేయించమని సిబ్బందిని ఆదేశించారు. త్వరలోనే అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలను వాడుక లోనికి తీసుకువస్తామని తెలిపారు.

రాజ్యాంగ హత్యా... దివస్‌పై సెమినార్

దేశ ప్రగతికి ఎమర్జెన్సీ ఒక గొడ్డలి పెట్టు : ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం: 1975 జూన్ 25న నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఏకపక్షంగా వ్యవహరించి దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని విధించారు. దీంతో ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు అప్రకటిత నియంతృత్వం రాజ్యమేలి, 1977 మార్చి ఎన్నికలలో ఇందిర ఘోర పరాజయంతో ప్రజాస్వామ్య పునరు ద్ధరణ జరిగింది. అందుకే జూన్ 25ను భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా అభివర్ణించారని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో, భావ ప్రకటనా స్వేచ్ఛను కూడా హరించారు. దీనికి నిరసనగా ప్రతిపక్షాలు, ఆందోళనకారులు స్టెరిలైజేషన్ నుంచి జైలు శిక్ష వరకు పోరాటాలు చేయాల్సి వచ్చిందని తెలియజేసారు. నేటి తరానికి అప్పటి చీకటి రోజులు గురించి తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిజెపి నాయకులు పైడి వేణు గోపాలం, అసెంబ్లీ కో కన్వీనర్ సంపతరావు నాగేశ్వ రావు, లావేరు మండల బిజెపి అధ్యక్షులు లూకలాపు అప్పలనా యుడు, ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, గొర్లె లక్ష్మణరావు, మాజీ బిజెపి అధ్యక్షులు వజ్జపర్తి రఘురామ్, పుణ్యపు శంకరరావు, జీరు రామారావు తదితరులు పాల్గొన్నారు.